## బాధ్యతలు చేపట్టిన రాజంపేట అర్బన్, మన్నూరు సిఐలు

రాజంపేట,ఆగస్టు 8 ప్రభాతవార్త



ప్రసాద్‌బాబు



డి. నాగార్జున

రాజంపేట అర్బన్ సీఐగా డి.నాగార్జున, మన్నూరు సిఐగా జె.ప్రసాద్ బాబులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాజంపేట అర్బన్ సీఐగా పనిచేస్తున్న రాజాను కొండాపురం బదిలీ చేశారు మన్నూరు సిఐగా పనిచేస్తున్న కుల్లాయప్పను రాయచోటి ట్రాఫిక్ బదిలీ చేశారు. వీరి స్థానంలో ఇద్దరు సిఐ లునూతనంగా బాధ్యతలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్మణ్ ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## తూతూ మంత్రంగా ఎంక్వయిరీ

కాశినాయన ఆగష్టు 08 ప్రబాతవార్త :

తూతూ మంత్రంగా కత్తెర గండ్ల పంచాయతీలోని బాలరాజు పల్లె, కొండపేట, చెన్నవరం, గ్రామాలలో వివిధ పనుల నిమిత్తం పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని కలెక్టర్‌కి అర్జీ సమర్పించడంతో ఈవోపిఆర్డికి ఎంక్వైరీ కలెక్టర్ ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశారు. కానీ ఈ పనులకు ఎంక్వయిరీ ఆఫీసరే చెక్ మెజర్మెంట్ ఆఫీసర్ అందువల్ల ఆయనకు కూడా ఇబ్బంది జరుగుతుందని ఏదో చూశాం సరిపోయింది అని రాసియ్యడం ఎంతవరకు సమంజసం అని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని కలెక్టర్‌కి ఎన్ని సార్లు చెప్పినా మళ్ళీ మళ్ళీ ఎంక్వైరీ ఆఫీసర్‌ను ఈవోపీఆర్డిని మాత్రమే వేస్తున్నారు. దీంతో ఆంతర్యం ఏమిటో తెలియడం లేదు. దీనిపై ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఎంపీడీవోకి ఎంక్వయిరీ ఆఫీసర్‌గా కానీ లేదా పై అధికారి ఎవరైనా ఎంక్వయిరీ చేసి ప్రజల సొమ్మును ప్రజలకు సక్రమమైన రీతిలో ఖర్చు పెట్టే విధంగా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎంపీ విడుదల కావాలని ప్రత్యేక ప్రార్థనలు



మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు

పీలేరు ఆగస్టు 8 ప్రభాతవార్త :

రాజంపేట పార్లమెంటు సభ్యులు వైసీపీ నాయకులు ప్రజా బాంధవుడు ఆపదలో ఉన్న వారిని ఆదుకునే దాత రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జైలు నుండి త్వరగా విడుదల కావాలని పీలేరుకు చెందిన మైనార్టీ సోదరులతో పాటు పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు తిరుపతి మదనపల్లి రోడ్డు లో ఉన్న దర్గాలు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు వైసీపీ యువ నాయకులు షాకీర్ రాష్ట్ర వైసీపీ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి చిన్న ఎల్లప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా కేసులు పెట్టి జైలు పాలు చేసిన మిథున్ రెడ్డికి త్వరగా బెయిల్ మంజూరై విడుదల కావాలని దర్గాలు ప్రార్థనలు చేసినట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బోదే శావల్లి ఉదయ్ కుమార్ ఆనంద్ మసూద్ సునీల్ కుమార్ రెడ్డి మునీర్ రమేష్ రెడ్డి వెంకట్ రమణారెడ్డి ఉబేదుల్లా రియాజ్ ఇస్మాయిల్ కాలనీ చిన్న సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## వైసీపీ బీసీ కార్యవర్గ సభ్యులుగా వీర మోహన్



నియామకపట్నం అనుకున్న సందర్భంలో సన్మానిస్తున్న దృశ్యం

కె.వి పల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పలువురు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం కల్పించే విధంగా చర్యలు తీసుకున్న మాట విదితమే అదే కోవలో కేవీపల్లికి చెందిన బీసీ నాయకులు వీర మోహన్ కు జిల్లా బీసీ సెల్ కార్యవర్గ సభ్యులుగా నియమించడం పట్ల వైసిపి నాయకులు కాలనీ చిన్న తో పాటు పలువురు వీర మోహన్ ను అభినందించారు నియామక పత్రాన్ని మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి , హరీష్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందని వీరమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## టిడిపి ఫ్లెక్సీలను తగలబెట్టిన దుండగులు

పులివెందుల, ఆగస్ట్ 8, ప్రభాత వార్త:



కాల్చివేసిన దృశ్యం.

జడ్పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా ఏర్పాటుచేసిన టిడిపి ఫ్లెక్సీలు గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారు. ఇ.కొత్త పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార సందర్భంగా ఏర్పాటు చేసిన టిడిపి ఫ్లెక్సీలు రోడ్డుకి ఇరువైపులా ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు తెదేపా నేత బీటెక్ రవి, అభ్యర్థి లతారెడ్డితో పాటు జిల్లా నాయకుల పోస్టర్లతో వెలసిన ఫ్లెక్సీలను కాల్చివేశారు. ఈ ఘటనపై టిడిపి శ్రేణులు పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొంతమంది అనుమానితు లను పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న ఘర్షణలతో పులివెందుల రాజకీయం హీటెక్కింది. ప్రస్తుతం ఫ్లెక్సీలు కాల్చిన సంఘటన ఏ విధంగా మలుపు తిరుగుతుందో అన్న ఉత్కంఠ పులివెందులలో నెలకొంది.

## నేడు గోవర్ధనగిరిలో రాఖీ పౌర్ణమి పూజలు

మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట, శ్రీవారినగర్ గోవర్ధనగిరి శ్రీకృష్ణ ఆలయం నందు శనివారం రాఖీ పౌర్ణమి, శ్రావణమాసం మూడవ శనివారం పూజలు వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయం నందు పౌర్ణమి గిరి ప్రదక్షణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. శనివారం ఉదయం 6గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అలంకారం నిర్వహించబడుతుందన్నారు. గిరిప్రదక్షణలో పాల్గొనే భక్తులకు వెంకటయ్య మనవరాలు నామకరణ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులకు గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు.

## పొట్టేళ్ల మంద పైకి దూసుకొచ్చిన లారీ

ముద్దనూరు.ఆగస్టు.08. ప్రభాతవార్త:

ముద్దనూరు తాడిపత్రి జాతీయ రహదారిపై ఈద్గా సమీపంలో శుక్రవారం ఉదయం 10 :30 ప్రాంతంలో గొర్రెల మందపైకి లారీ దూసుకొచ్చిన ఘటనలో జాఫర్ కు చెందిన 4 గొర్రెలు మరణించడం జరిగింది. కాపరి కొనప్ప తెలిపిన వివరాల మేరకు రోడ్డు దాటుతున్న సమయంలో అతివేగంగా వస్తున్న లారీ మందపైకి దూసుకురావడంతో 4 గొర్రెలు మృతిచెందగా మరో 3 గొర్రెలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని సుమారు 80 వేల వరకు నష్టం వాటిల్లిందని యజమాని తెలిపారు.



## 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలి

ప్రొద్దుటూరు ఆగస్టు 8 ప్రభాతవార్త




15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,121 కోట్లు పంచాయితీలకు విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచుల వేతనాలు పెంచాలని, గ్రామల సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన మూడు దొంతరల అధికార వ్యవస్థలో దిగువనున్న స్థానిక సంస్థలకు నిధులు, విధులు బదలాయించడంలో ఇప్పటికీ లోపాలు తీవ్రంగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. పంచాయితీలకు ఇవ్వవలసిన ఆర్థిక సంఘం నిధులు ఇవ్వలేదని, అలాగే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దారి మళ్ళించాలను కోవడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట విడత నిధులు విడుదల చేసినా, గత 6 నెలలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం రెండవ విడత నిధులు రూ.1,121 కోట్లు విడుదల చేయకపోవడంతో వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచుల గౌరవ వేతనమును రూ.3000 నుండి రూ.10,000 వరకు పెంచాలని, పంచాయితీ బిల్లులు ఎప్పటికప్పుడు విడుదలయ్యే లాగా పంచాయితీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలని, సర్పంచుల విధినిర్వహణలో మరణిస్తే రూ.20,00,000 ల వరకు ప్రమాద భీమా సదుపాయాన్ని కల్పించాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.అన్వేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

## తులసి రెడ్డిని సన్మానించిన పూల నజీర్



ప్రొద్దుటూరు ఆగస్టు 8 ప్రభాతవార్త

ఏపీ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా నియమితులైన రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని ప్రొద్దుటూరు కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పూల నజీర్ ఘనంగా సన్మానించారు. శుక్రవారం వేంపల్లి లోని తులసి రెడ్డి నివాసంలో కలిసిన ఆయన ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తులసి రెడ్డి నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకుడన్నారు. అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారని, ఆయనకు మరిన్ని ఉన్నత పదవులు రావాలని పూల నజీర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నాయకులు రాహుల్ గాంధీ కి, మల్లికార్జున ఖర్గేకు, వేణు గోపాల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూల నజీర్‌తో పాటు మహబూబ్ భాషా, మునవర్,ఖాజా పీర్ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్ష పర్యటనను విజయవంతం చేయండి

### పట్టణ మాజీ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్

మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాదవ్ ఈనెల 10న రాయచోటిలో నిర్వహించే పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మాదవ్ తొలిసారిగా అన్నమయ్య జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నారన్నారు. మదనపల్లె నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ పర్యటనకు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి, సమస్యలు ఉంటే పరిష్కారం దిశగా రాష్ట్ర అధ్యక్షులతో చర్చించడం జరుగుతుందన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బిజెపి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో బిజెపి బలోపేతంగా ఉంటేనే వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపొందేందుకు సులభతరంగా ఉంటుందన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



సిద్ధవటం ఆగస్టు8 ప్రభాతవార్త

సీఎం సహాయ నిధి ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుంబాల ఆదుకుంటుందని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధవటం మండలంలోని వడ్డీ వారి పల్లి గ్రామంలో శుక్రవారం మాట్లాడుతూ మాచుపల్లి, సిద్ధవటం, వడ్డీ వారి పల్లె గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులకు సీఎం సహాయనిధి నుండి కొండమ్మకు 43,065 రూ, నాగమ్మకు 50,000రూ, ఎరుకల గంగయ్యకు 32,100, రూ చొప్పున, 1,25,165 రూపాయలు చెక్కులు పంపిణీ చేశామని అన్నారు. అనారోగ్యాలతో బాధపడుతున్న బాధితులకు సీఎం సహాయనిది ఒక వరం లాంటిదని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజలకు చెప్పిన వాగ్దానాల మేరకు ప్రతి ఒకటి అమలు చేస్తుందని ఆగష్టు 15నుండి ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## మాతమ్మ గుడికి భూమి పూజ

ఓబులవారిపల్లి ఆగస్టు8 ప్రభాతవార్త

మండలం మంగంపేట ఆర్ఆర్ 5 నూతన లేఅవుట్ గ్రామంలో గ్రామస్తులు. నిర్మిస్తున్న మాతమ్మ గుడికి రైల్వే కోడూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ టిడిపి యువ నాయకులు గ్రామ పెద్దలు అత్యంత భక్తిశ్రద్ధలతో మాతమ్మ గుడికి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాల గ్రామాల అభివృద్ధికి సహకరించి గ్రామాల నిర్మాణం కోసం కేటాయించిన నిధులను సకాలంలో అందేలా చొరవ తీసుకుంటామని ఏపీ ఎండి సన్నిధిలో పెండింగ్ పడకుండా అధికారులతో సంప్రదింపులు జరిపి సకాలంలో అందేలా చూస్తామన్నారు అంతే కాకుండా పండగ వాతావరణంలా ఈ భూమి పూజ జరగడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఓ గోపీనాథ్ ఏపీఎండిసి అధికారులుసర్పంచ్ సుధాకర్ కూటమి నాయకులు. సీనియర్ నాయకులు అనుమలగుండం చంద్రమోహన్ తల్లి వెంకటరమణారెడ్డి కల్లా చలపతి గునిపాటి చెన్నారాయుడు కౌలూరి నారాయణరెడ్డి గల్లా నారాయణగల్లా రమణ చరణ్ కూటమి నాయకులు కార్యకర్తలు మాతమ్మ గుడి పెద్దలు.తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతు లు తిప్పలు

రామసముద్రం ఆగస్ట్ 8 ప్రభాతవార్త

మండలంలోని రైతులకు యూరియా కొరతతో రైతులు అవస్థలుపడుతున్నారు. మండల కేంద్రంలోని జై కిసాన్ ఫామ్ హబ్ కి శుక్రవారం యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు యూరియా కోసం ఉదయం నుంచి గోదాం ముందు క్యూలో పడిగాపులు పడుతున్నారు.

## వాహనాలు నడిపేవారు హెల్మెంట్ ధరించాలి



ఓబులవారిపల్లి ఆగస్టు8 ప్రభాతవార్త

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి టు వీలర్ వాహనం నడపాలని ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ సూచించారు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేసి సమాజానికి ఆదర్శంగా ద్విచక్ర వాహనాలు . నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని ఈ పద్ధతిని ప్రతి ఒక్కరూ పాటించి పదిమందికి ఆదర్శంగా ఉండాలని ఆయన సూచించారు అంతేకాకుండా నేటి ప్రయాణంలో ప్రతి ఒక్కరికి హెల్మెట్ తప్పనిసరి అన్నారు ముందుగా పోలీసులు ద్వారానే సమాజంలో ఉన్న వ్యక్తులకు హెల్మెట్ ధరించి బైకులు నడపాలని పలు సూచనలు సలహాలు ఇస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ వెంకటేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ కార్మికులను అరెస్ట్ చేయడం దారుణం

( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



రాజంపేట సిఐటియు ఆఫీసులో విలేకరుల సమావేశంలో శుక్రవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము విద్యుత్ కార్మికుల సమస్యలను మా ప్రభుత్వం వచ్చిన తర్వాత అందరిని రెగ్యులర్ చేస్తామని చెప్పి కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ చేస్తామని చెప్పారని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ తెలిపారు. ప్రభుత్వ అధికారులకు విద్యుత్ యజమానికి ఎన్నిసార్లు నిరసన వ్యక్తం చేసిన ఫలితం లేదన్నారు. ఏ సమస్య పరిష్కరించకుండా నిలక్ష్యంగా కాంటాక్ట్ కార్మికుల విషయంలో వ్యవహరిస్తూన్నట్లు ఆరోపించారు. విద్యుత్ సంస్థలో ఖాళీ పోస్టులు ఉన్న భర్తీ చేయకుండా ఉన్న కార్మికులతోనే పని భారం మోపుతూ రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ సమస్యల పైన ఎన్నోసార్లు చెప్పిన ఈరోజు వరకు ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అందువలన మా యొక్క బాధలను ప్రభుత్వానికి తెలియాలని ఈరోజు చలో విజయవాడ ప్రోగ్రాం చేస్తుంటే విజయవాడలో దిగకుండానే ఎక్కడ కార్మికుల అక్కడ అణచి వేయడం, బలవంతంగా పోలీస్ స్టేషన్లో పెట్టడం దారుణం అన్నారు. కావున వెంటనే విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఎమ్మెల్యే వరదలు కలిసిన అసిస్టెంట్ కమిషనర్

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 8 ప్రభాత వార్త :



ప్రొద్దుటూరు మున్సిపాలిటీ అసిస్టెంట్ కమీషనర్‌గా బదిలీపై వచ్చిన కొండయ్య శుక్రవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డిని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకముగా కలిశారు. 30వ వార్డు టిడిపి ఇన్చార్జి మార్తల గురువు రెడ్డి పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వార్డు సభ్యులు




మాజీ సర్పంచ్ చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న దృశ్యం

పీలేరు ఆగస్టు 8 ప్రభాతవార్త :

గత నాలుగు రోజుల క్రితం మాజీ సర్పంచ్ హోమియో సోదరుడు షాజహాన్ తిరుత్తని వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ సర్పంచ్ హుమయూన్ మరియు సోదరుడు షాజహాన్ కుటుంబ సభ్యులను వార్డు సభ్యులు మరియు పంచాయతీ సిబ్బంది పరామర్శించి నివాళులర్పించారు. శుక్రవారం పీలేరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఏఎస్ హుమయున్ బాషా మరియు వాళ్ళ సోదరుడు షాజహాన్ బాషా అకాల మరణించినందున వార్డు సభ్యులు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది అందరూ పాల్గొని శ్రద్ధాంజలి ప్రకటించి వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు విక్టరీవెంకటరమణారెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, అబిద్ సాంబశివారెడ్డి, అత్తర్ కాలేషా, నాగభూషణం మల్లికార్జున్ రెడ్డి ,మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విలువలు కలిగిన వ్యక్తి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

వేంపల్లె : ఆగష్టు 08 (ప్రభాత వార్త):



రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నైతిక విలువలు కలిగిన వ్యక్తి అని వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చెర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. రాంగోపాల్ రెడ్డి కి నైతిక విలువలు కమిటి చైర్మెన్ పదవి లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. నైతిక విలువలు అనేవి వ్యక్తి ఆలోచన, ప్రవర్తన, నిర్ణయాలలో ప్రతిబింబించే సద్గుణాలు అని అన్నారు. ఇవి సమాజ అభివృద్ధికి పునాది రాయి వంటివి. నిజాయితీ, న్యాయం, పరస్పర గౌరవం, సమానత్వం, కర్తవ్య నిబద్ధత వంటి లక్షణాలు నైతిక విలువలలో ప్రధానమైనవి. ప్రజాసేవలో ఉన్న వారు ఈ విలువలను పాటించినప్పుడే ప్రజల నమ్మకం నిలుస్తుందని తెలిపారు. రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఈ విలువలను ఆచరిస్తూ, రాజకీయ జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని జయచంద్రారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగివారిపల్లె గోపాల్ రెడ్డి, బాదుల్లా రెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టిబోయిన గోపాల్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి మార్పు చూడండి

పులివెందుల, ఆగస్ట్ 8, ప్రభాత వార్త:

అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు అని ఒక్క సారి అవకాశం ఇవ్వండి మేము చేసే అభివృద్ధి మార్పు ను చూడండి అని జడ్పీటీసీ కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి,నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవి, శాసన సభ్యులు రాజు,చైతన్య కుమార్ రెడ్డి,టీడీపీ నాయకులు రిషి ,లింగారెడ్డి తదితర టిడిపి నాయకులు ఓటర్లను కోరారు. జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారం లో భాగంగా శుక్రవారం మోటున్నతపల్లె, ఆర్ తుమ్మలపల్లి ఎస్సీ కాలనీ లలో ఇంటింటికి వెళ్లి కూటమిపాలన గురించి ఆరా తీస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించి ఆదరించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శిగా కుప్పం దేవేంద్రారెడ్డి

కె.వి పల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త :



కంభం వారి పల్లి మండలం నూతన కాలువ గ్రామం తుమ్మలవారిపల్లికీ చెందిన కుప్పం దేవేంద్రారెడ్డి వైఎస్ఆర్ పార్టీ జిల్లా పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి గా నియమకం జరిగింది. ఈ సందర్భంగా దేవేంద్రారెడ్డి మాట్లాడుతూ పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల సహకారంతో ఈ పదవి వచ్చింది అని వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటూ తనకిచ్చిన బాధ్యతలు తన శక్తి మేర నిర్వహించి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు తాను పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నానని అయితే పదవులు ఎన్నడూ ఆశించలేదని తన మీద ఉన్న నమ్మకంతో చింతల రామా చంద్రరెడ్డి ఈ పదవిని అప్పగించారని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పలు కుటుంబాలు టిడిపిలో విలీనం



ఒంటిమిట్ట . ఆగస్టు. 08(ప్రభాతవార్త)

ఒంటిమిట్ట మండలం మలకాటపల్లి హరిజనవాడలో నివసిస్తున్న కొన్ని కుటుంబాలు శుక్రవారం పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి. జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ కండువా వేసుకొని విలీనం కావడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపిలోకి విలీనమైన ఆ వాడలోని ప్రజలు మాట్లాడుతూ గతంలో ఉన్న పార్టీ కంటే అత్యంత మెరుగ్గా ప్రస్తుతం టిడిపి హయాంలో రాష్ట్రం అభివృద్ధి సాధించిందని ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రమంతా సుభిక్షంగా ఉందని ఎన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల ముంగిట ఉంచారని జరగబోయే రోజుల్లో టిడిపి ప్రభుత్వంలో ఎంతో పురోభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర ప్రజలకు నమ్మకం కలిగిస్తున్నాడని తమకు ఎంతో సంతోషంగా ఉందని కావున వైయస్ కాంగ్రెస్ పార్టీ నుండి విడపోయి ఈ దినము పార్లమెంట్ ఇన్చార్జి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా వేసుకొని విలీనం కావడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు అకస్మిక తనిఖీ

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :



ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వున్నాయా లేదా అని పరిశీలించి, ఫైర్, బయో మెడికల్ వేస్టేజ్, పొల్యూషన్ లకు కాల పరిమితి ,హాస్పిటల్ కు వచ్చిన రోగులకు సరైన వసతులు ,హాస్పిటల్లో వార్డ్, వాష్ రూమ్స్, మంచి నీరు, తగినంత సిబ్బంది వున్నారా లేదా అని, రికార్డ్ లను చూసి పరిసరాలను శుభ్రంగా వుంచాలని, ఆసుపత్రికి వచ్చిన రోగులకు అసౌకర్యం కలగకుండా చేయాలని, ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేనిచో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొంటామని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఆసుపత్రి నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మండలంలో వైసిపి విస్తృత ప్రచారం



ఒంటిమిట్ట . ఆగస్టు. 08(ప్రభాతవార్త)

ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్న ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచారం నిమిత్తం శుక్రవారం ఒంటిమిట్ట మండలంలో జిల్లా వైయస్ కాంగ్రెస్ పార్టీ అగ్రశ్రేణులు జడ్పిటిసి స్థానానికి వైసీపీ నుంచి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఇరగం రెడ్డి .సుబ్బారెడ్డికి సంపూర్ణ మద్దతుగా నిలిచి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో ఓటర్లతో నాయకులు మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతుగా నిలిచి తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. అంతకుముందు మండలంలోని గ్రామాల్లోని ప్రజలు నాయకులకు సాధర ఆహ్వానం పలకడం జరిగింది. ఈ ప్రచారంలో మాజీ డిప్యూటీ సీఎం అంజాత్ భాష, మేయర్ సురేష్ బాబు, సుగవాసి. బాలసుబ్రమణ్యం, రమేష్ రెడ్డి, అజయ్ రెడ్డి, మండల స్థాయి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

బద్వేలు అర్బన్, ఆగస్టు 8, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15 నుండి ఆర్టీసీ అన్ని రకాల బస్సులలో మహిళలకు ఉచిత సౌకర్యం హర్షనీయమని ,అలాగే దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని విభిన్న ప్రతిభావంతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తే, ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇదివరకే అర్ధ టికెట్ రాయితీ పొందిన వికలాంగులకు పూర్తి టికెట్ రాయితీ కల్పిస్తే ప్రభుత్వానికి జరిగే నష్టం చాలా స్వల్పం. అందులోనూ అవయవాలు కోల్పోయిన వికలాంగులు అత్యవసరమైతే తప్ప సాధారణంగా బస్సు ప్రయాణాలు చేయడం తక్కువ. ఏవైనా వైద్యపరమైన చికిత్సలకు, విద్యా సంబంధమైన కార్యక్రమాలకు మాత్రమే బస్సు ప్రయాణాలు చేస్తారు. ఈ అంశంపై రాష్ట్రంలోని నాయకులందరూ ఆలోచించి, మీపరిధిలోని ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర ప్రజప్రతినిధుల ద్వారా ప్రభుత్వ విధాన నిర్ణేతలపై ఒత్తిడి తెచ్చి దివ్యాంగులకు మేలు చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఏరియా అధ్యక్షులు బాలరాజు, పట్టణ అధ్యక్షులు రఫీ, మునీంద్ర పాల్గొన్నారు.

## 134 మంది నమోదు

పీలేరు ఆగస్టు 8 ప్రభాతవార్త;

దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ పరికరాల గుర్తింపు కార్యక్రమంలో 134 మంది నమోదు చేసుకున్నట్లు వైస్సార్ కడప, అన్నమయ్య జిల్లా విభిన్న ప్రతిభావంతుల అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత ప్రభుత్వ కృత్రిమ అవయువాల తయారీ సంస్థ (ఏఎల్ఎంసీవో) ఆధ్వర్యంలో సహాయ పరికరాల గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 134 మంది నమోదు చేసుకున్నారని. వీరికి సెప్టెంబర్‌లో పరికరాలు పంపిణీ చేయ నున్నట్లు తెలిపారు. ఎంపీడీవో జి. శివశంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పాఠశాలలో నిర్వహించిన సహాయ పరికరాల గుర్తింపు శిబిరం

## సిరులు కురిపించే శ్రీ మహాలక్ష్మి... వరలక్ష్మి పాహిమాం... పాహిమాం...




రాజంపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త

రావమ్మా మహాలక్ష్మీ రావమ్మా... వరలక్ష్మీ తల్లి రావమ్మ. మా ఇంట సిరులు కురిపించు మహాతల్లి అంటూ తెలుగు లోగిల్లలో వరలక్ష్మి వైభవం అంతా ఇంత కాదు. వరలక్ష్మీ వ్రతం అంటేనే ఒక ఆధ్యాత్మిక శోభ. ఇల్లు కళకళలాడతాయి. రంగవల్లులు, మామిడి తోరణాలు , అరటి పిలకలతో అలంకరించి...పసుపు కుంకుమలతో వాయినాలు ఇస్తూ... ఇల్లు కళకళలాడతాయి. తెల్లవారుజాము నుంచి మహాలక్ష్మి నామస్మరణతో కనిపిస్తాయి. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఆలయాలలోను, ఇళ్లలోను వైభవంగా జరిగింది. రాజంపేట పట్టణంలో వాసవి మాత వరలక్ష్మి మాతగా దర్శనమిచ్చారు. మీకు ఓ జామ్ నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు చేశారు. అనంతరం బంగారు నగలు, వజ్ర వైడూర్యాలతో అమ్మవారిని శోభాయ మానంగా అలంకరించారు. వాసవి ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రత వేడుకల్లో ఆర్యవైశ్య మహిళలు భక్తి భావాలతో పాల్గొన్నారు. అలాగే చౌడేశ్వరి ఆలయం, సాదు కామాక్షమ్మ ఆలయాల్లో కూడా వరలక్ష్మీ వైభవం ఘనంగా కనిపించింది. ఆకేపాడు వడ్డీపల్లిలో వెలసిన శ్రీ మహాలక్ష్మి ఆలయంలో తెల్లవారుజాము నుంచి వరలక్ష్మీ వ్రత వేడుకలు ఘనంగా జరిగాయి.చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో ఆలయం పోటెత్తింది.



## ఘనంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు



దేవస్థానం వద్ద అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్న భక్తులు

పులివెందుల, ఆగస్ట్ 8,ప్రభాత వార్త

పట్టణంలో వరలక్ష్మి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు ఉదయం నాలుగు గంటల నుంచి వారి ఇంటి లో వరలక్ష్మి పూజ నిర్వహించి ముత్తైదువులకు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఆలయాలలో పెద్ద ఎత్తున మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన చేశారు. పట్టణంలోని శ్రీ చక్ర లక్ష్మీ దేవాలయం, అంకాలమ్మ దేవాలయం, మిట్ట మల్లేశ్వర దేవాలయం, పద్మావతి వెంకటేశ్వర ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ చక్ర సహిత శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారు దేవాలయం ధర్మకర్తలు మహిళలకు గాజులు, పసుపు,కుంకుమ అందించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను ఇచ్చారు. భక్తుల కు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## వైభవంగా శ్రావణ వరలక్ష్మి వ్రతం పూజలు

### ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు

మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :



పట్టణంలో శుక్రవారం శ్రావణ వరలక్ష్మి వ్రతం పూజలువైభవంగా జరిగాయి. ఆలయాల్లో అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి ఘనంగా పూజలు చేశారు. ఇళ్ళల్లో కూడా మహిళలు అమ్మవారిని ప్రతిష్టింప చేసి పూజలు చేశారు. వరలక్ష్మి వ్రతం పూజలు అనంతరం మహిళలకు పసుపు, కుంకుమలు అందజేశారు. పట్టణ సమీపంలోని అనపగట్టు వద్ద ఉన్న శ్రీవారినగర్‌లో శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అమ్మవారికి పసుపు, కుంకుమలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి ఆధ్వర్యంలో నరసింహస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు. కోర్టులోని గంగమ్మ ఆలయంలో కూడా వరలక్ష్మి వ్రతం పూజలు ఘనంగా జరిగాయి. పెద్దఎత్తున మహిళలు అమ్మవారి పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా పట్టణంలో వరలక్ష్మి వ్రతం పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాస సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## అష్టలక్ష్మిల్లో వరాలిచ్చే తల్లి వరలక్ష్మి

### మిట్స్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి

మదనపల్లె, ఆగస్టు 8 ప్రభాతవార్త :

అష్టలక్ష్మిల్లో వరాలిచ్చే తల్లి వరలక్ష్మి అని మిట్స్ డీమ్డ్ యూనివర్శిటి(మదనపల్లె ఇన్‌స్టూట్‌ఆఫ్ టెక్నాలజి అండ్ సైన్స్) ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రెడ్డప్పనాయుడు కాలనీలో మిట్స్ డీమ్డ్ యూనివర్శిటి యాజమాన్యంచే వరలక్ష్మి వ్రతం పూజ వైభవంగా జరగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో చాలా మంది హిందువుల ఇళ్ళన్ని దేవాలయాలుగా మారిపోతాయని, ఈనెలలో శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. శుక్రవారం రోజున అమ్మవారిని ప్రత్యేకంగా ప్రతి ఒక్కరూ పూజిస్తారన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా ఎవరికి వారు వారి శక్తికలది అత్యంత భక్తి శ్రద్దలతో వరలక్ష్మి అమ్మవారిని పూజించి వ్రతాన్ని ఆచరించి ఈ నోమును నోచుకొంటారన్నారు. వరలక్ష్మి దేవి అష్టఐశ్వర్య, భోగభాగ్యాలను, సకల సుభాలను, ఆయురారోగ్యాలను ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని మహిళలు హాజరై అమ్మవారిని దర్శించుకొని, స్మరించుకొన్నారు. పూజకు విచ్చేసిన మహిళలకు మిట్స్ యాజమాన్యం ప్రసాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాదేళ్ళ ద్వారకనాథ్, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, టిజి.రవికుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్, పట్టణ ప్రముఖులు, అధ్యాపక బృందం, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ఆత్మరక్షణకు, విలువలకు ప్రతీక రక్షాబంధన్



ప్రొద్దుటూరు అర్బన్, ఆగష్టు 8, ప్రభాతవార్త :

విశ్వ సోదర సౌభ్రాతృత్వానికి, విజయానికి, ఆత్మరక్షణకు, విలువలకు ప్రతీక రక్షాబంధనం అని బ్రహ్మకుమారీలు శాంత మరియు సౌజన్య తెలిపారు. శ్రావణ శుక్ర పౌర్ణమి సందర్భంగా సాంప్రదాయ రీతిలో మొదట ఆత్మస్మృతికి గుర్తుగా తిలకం దిద్ది, ఆరావళి పర్వతాల నుండి తెచ్చిన యజ్ఞోపవీతమైన పవిత్ర రాఖిని రాధానగర్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో గౌరవ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి దంపతులకు, కౌన్సిలర్ పిట్ట బాలాజీకి, గురువిరెడ్డి దంపతులకు, మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్ర రెడ్డికి, డీఎస్పీ పూతి భావనకి, వన్ టౌన్ ఎస్ఐకి మరియు లైఫ్ హాస్పిటల్ వైద్యులు చెన్నకేశవరెడ్డి దంపతులకు ఆయురారోగ్య ఐశ్వర్యాలకు ప్రతీకగా కట్టి, మధురతకు గుర్తుగా మిఠాయి తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా భారతీయ సనాతన ఆచారాల్లో జరుపుకునే పండుగల్లో విశేషమైనది రక్షాబంధనం అని, విశ్వ మానవ కళ్యాణం కోసం, స్త్రీ, పురుష, చిన్న, పెద్ద అందరికీ భగవంతుని రక్షణ అవసరమని చెప్పేదే రక్షాబంధనం అని వివరించారు. సంస్కృతి సాంప్రదాయాలతో మిళితమైన రాఖీ పండగ మానవ సంబంధాలను పటిష్టం చేస్తూ, దూరంగా ఉన్న వారిని దగ్గరగా, దగ్గరగా ఉన్న వారిని మరింత దగ్గరికి చేస్తూ, కుటుంబ బంధాలను బాంధవ్యాలుగా బలపరుస్తుంది అని తెలియజేశారు.

## వైభవంగా వరలక్ష్మివ్రతం వేడుకలు

రామసమ్ముద్ర ఆగస్ట్ 8 ప్రభాత వార్త



రామసముద్రం మండలంలో వైభవంగా వరలక్ష్మి వ్రతం వేడుకలు జరిగాయి. ఉదయాన్నే మహిళ లు ఇంటి ఆవరణలో పసుపు నీళ్లు చల్లి ఇంటి మహా ద్వారాన్ని పచ్చని తోరణాలు కట్టి అమ్మవారిని ప్రత్యేక పుష్పలతో అలంకరణతో పట్టువస్త్రాలు బంగారం, ధనం. పలు రకాల పండ్లు. పిండి వంటలు సమర్పించారు. వ్రతం గురించి పూజ విధానం గురించి వివరించిన అర్చకులు దేవతలు రాక్షసులు అమృతం కోరిక క్షీరసాగరాన్ని మదిస్తే అందులో నుండి క్షీర సాగరకన్యగా ఆవిర్భావించింది శ్రీ మహా లక్ష్మి ఈమె ఆనంద రూపిణి అయినప్పటికీ అష్ట లక్ష్మి స్వరూప ప్రధానంగా అష్ట రూపాలలో మనలను అనుగ్రహిస్తుంది ఇవి ధనాన్ని అనుగ్రహి స్తుంది ఇవి ధనాన్ని ప్రసాదించే ధనలక్ష్మి, విద్యాలను ప్రసాదించే విద్యాలక్ష్మి,.దాన్యాలను అందించే ధనలక్ష్మి, మానసిక స్థైర్యాన్ని అనుగ్రహించే ధైర్య లక్ష్మి, విజయాలనిచ్చే విజయ లక్ష్మి, సంతాన భాగ్యానించే సంతానలక్ష్మి,పరాక్రమాన్ని ప్రసాదించే వీరలక్ష్మి, వైభవాలను అందించే గజ లక్ష్మి. ఇలా అష్ట రూపాలలో ఆవిర్భవించి మానవుల మనుగడకుకావలసిన ముఖ్యమైన సంపదలను అనుగ్రహిస్తుంది. వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించిన వారికి లక్ష్మికటాక్షం లభిస్తుందని అర్చకులు తెలిపారు. వరలక్ష్మి వ్రతం ఆచరించిన మహిళలు ముత్యాధులను ఇంటికి పిలిచి పసుపు, కుంకుమ ఇచ్చి వారి దీవెనలు అందుకున్నారు.పలు అమ్మవారి ఆలయాల్లో పూజారులు వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాధాలు అందజేశారు.

## అల్లాడుపల్లెలో వరలక్ష్మి వ్రత పూజలు



చాపాడు. ఆగస్టు 8. ప్రభాతవార్త :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అల్లాడుతున్న శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు శుక్రవారం వరలక్ష్మీ వ్రతసామూహిక శ్రావన పూజలు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణయాదవ్, ఆలయ కార్య నిర్వహణఅధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం పాల్గొన్న మహిళలకు దేవస్థానం తరపున జాకెట్,గాజులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దేవస్థానంసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజలు

గాలివీడు, ఆగస్టు 8(ప్రభాతవార్త):



ప్రతి సంవత్సరం, శ్రావణ మాసంలో వరలక్ష్మి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున మహిళలు ఉపవాసం ఉంటూ దీర్ఘకాలం సుమంగళిగా ఉండాలని వరలక్ష్మి వ్రతం చేస్తారు. సిరుల తల్లి లక్ష్మీదేవిని భక్తితో పూజించడం వల్ల అష్టైశ్వర్యాలు లభిస్తాయని వారి నమ్మకం. ఇందులో భాగంగానే మహిళలు ఉదయాన్నే లేచి భక్తిశ్రద్ధలతో పూజలు ప్రారంభించారు. వరలక్ష్మీ వ్రతం అనేది హిందూ సాంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగ. వరలక్ష్మి దేవి విష్ణుమూర్తి భార్య లక్ష్మీదేవి అవతారంగా భావిస్తారు. ఈ రోజున స్త్రీలు ఉపవాసం ఉండి, వరలక్ష్మి దేవిని భక్తితో పూజిస్తారు. తమ కుటుంబసభ్యుల ఆరోగ్యం, సుఖం కోసం దీవెనలు కోరుకుంటారు. మండల కేంద్రంలోని పెద్దూరు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయం అర్చకులు రంగనాయకులు స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహజంచారు. అలాగే మండలంలోని గండిమడుగు ఉమామహేశ్వర స్వామి, అరవీడు శివాలయంలో మహాశివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగ సందర్భంగా ఆలయాల ప్రధాన అర్చకులు మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతం మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు. వరలక్ష్మిదేవి అనుగ్రహం అందరికీ అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగజేయాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరికీ కలగాలని కోరుకుంటూ శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.

## తంబళ్లపల్లెలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం.


తంబళ్లపల్లె ఆగస్టు 8 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె మండలం లోని ప్రజలు శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా నిర్వహించుకున్నారు. తంబళ్లపల్లె రామాలయం, సోమేశ్వరాలయం, సాయిబాబా ఆలయం, మల్లయ్య కొండ శివాలయం, కోసువారిపల్లి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయం, కుక్క రాజు పల్లి లక్ష్మి నరసింహ స్వామి ఆలయాలలో మహిళలు ఉపవాస దీక్షతో గౌరీ మాతకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి మహిళలకు వాయనాలు సమర్పించారు. ఈ కార్యక్రమాలలో టిఎన్ కుటుంబీకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రా రాండి ఆంజనేయుస్వామి దర్శనం చేసుకుందాం

వేంపల్లి :ఆగష్టు 08:(ప్రభాతవార్త



రేపు జరగబోయే మూడవ శ్రావణమాసం ఉత్సవంలో భాగంగా గండికి వచ్చే ఆంజనేయుస్వామి దర్శనం చేసుకుందాం రండి. అలాగే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా వారికి తాగునీటి వసతి, అన్న ప్రసాద కౌంటర్లు మరియు మహిళలకు స్నాన ఘట్టాలు బట్టలు మార్చుకొనుటకు ప్రత్యేక వసతులు గండిలో స్నానం చేయడానికి వీలుగా ఏట్లో పారె నీటి సదుపాయాన్ని, పార్కింగ్‌కు సంబంధించిన ప్రదేశాలను ఈవో వెంకటసుబ్బయ్య గండి దేవస్థాన ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. వీరన్న గట్టుపల్లి క్రాస్ నుండి గండి దేవస్థానం వరకు మరియు అద్దాలమరి క్రాస్ నుండి గండి దేవస్థానం వరకు ఉచితంగా నాలుగు స్కూల్ బస్సులను నారాయణ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచితంగా బస్సులు నడపబడుచున్నది, కావున భక్తాదులు తామెల్లరు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గండి వీరాంజనేయ స్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరు

## వాడవాడలా వరలక్ష్మీవ్రతం పూజలు

పీలేరు , ఆగస్టు 8 ప్రభాతవార్త :



స్థానిక కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కాశీ విశ్వేశ్వర స్వామికి ఆవరణంలోని నాగదేవతలకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే మండలంలోని అగ్రహారంలో వెలసిన అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంంలో శుక్రవారం వరలక్ష్మీవ్రత పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో మహిళా భక్తులు వరలక్ష్మీ వ్రతం చేపట్టారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని, తమ పిల్లకు విద్యాబుద్ధులు ప్రసాదించాలని కోరుకున్నారు. అలాగే పీలేరు పట్టణంలోని శ్రీ సీతారామాలయం. శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాలమ్మ ఆలయం. శ్రీ కన్యకాపరమేశ్వరి. కోటపల్లె శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం. వెంకటాద్రి ఇళ్ల వద్ద ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం. మదనపల్లె మార్గంలోని చెన్నకేశవస్వామి ఆలయాల్లో వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. అలాగే పలుచోట్ల పుట్టకు పూజలు చేశారు.



## ప్రచారం కోసం పిల్ దాఖలు చేయరాదు-సుప్రీం కోర్టు

### (ఓ న్యాయవాదిని హెచ్చరించిన సుప్రీం కోర్టు)

బద్వేలు లీగల్, ఆగష్టు 08 ప్రభాతవార్త :

భారత అత్యున్నత న్యాయసస్థాన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ ముంబై పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడిన మహారాష్ట్ర ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ పిల్ దాఖలు చేసిన ఓ పిటీషనరుపై సుప్రీం కోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేవలం పబ్లిసిటీ కొరకు పిటీషనర్ అయిన ఓ న్యాయవాది దాఖలు చేసినది "పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్" లా కన్పించడం లేదని, ప్రచార ప్రయోజన వ్యాజ్యంలాగా ఉందంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఎ.జి.మసీహ్ లతో కూడిన ధర్మాసనం సదరు పిటీషన్‌ను కొట్టివేస్తూ ప్రోటోకాల్ ఉల్లంఘనకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం తనకు క్షమాపణ చెప్పినందున ఈ చిన్న విషయాన్ని పెద్దగా మాగ్నిఫైయర్‌లో పెట్టి చూపవద్దని తాను స్వయంగా అందరికీ విజ్ఞప్తి చేశానని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. అయినప్పటికీ ఈ అంశంపై పిటీషనర్ ఎటువంటి కారణాలు లేకుండా అనాలోచితంగా పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ దాఖలు చేశారని ధర్మాసనం పేర్కొంటూ పిటీషనర్ ఏడేళ్ళుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నందున కేవలం 7 వేల రూపాయలు బెంచ్ ఖర్చులకు చెల్లించాలని పేర్కొంటూ వార్తాపత్రికల్లో పిటీషనర్ పేరు ప్రచురితం కావడం కొరకు పిటీషనర్ ఈ పిల్ వేసినట్లుగా భావిస్తున్నాం అని ధర్మాసనం పేర్కొంటూ కేవలం పబ్లిసిటీ కోసం పిల్ దాఖలు చేయరాదని హెచ్చరిస్తూ ఈ తీర్పును వెలువరించింది. (శైలేంద్రమణి త్రిపాఠి ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా డైరీ నెం.28817/2025)

## స్వాతంత్ర్య వేడుకలకు విద్యార్థులు ఎంపిక..

సుండుపల్లె, ఆగస్టు 08, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఈ నెల15 న ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల స్కౌట్స్ మాస్టర్ నాగేంద్ర బాబు, గైడ్ క్యాప్టెన్ రాధారాణిలు తెలిపారు. జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా, క్రీడా శాఖా మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్, ఎస్పి ల ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నలుగురు స్కౌట్స్ విద్యార్థులు, నలుగురు గైడ్ విద్యార్థినులు ప్రదర్శనలు ఇవ్వనున్నారని ఇందులో భాగంగా జిల్లా కేంద్రం రాయచోటి లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణలో ఉన్నారని తెలిపారు.తమ పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు షకీరా బేగం, ఉపాద్యాయులు విద్యార్థులను అభినందించారు.



## వెల్లాలలో భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతం




రాజుపాళెం, ఆగస్టు 08, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సంధర్భంగా శ్రీ సంజీవరాయ స్వామి కళ్యాణ మండపంలో దేవదాయ శాఖ ఆదేశానుసారం వెల్లాల దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతంను భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీదేవి వరలక్ష్మి వ్రతమును ఆచరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శణమిచ్చారు. శ్రీ వరలక్ష్మి వ్రతమును నిర్వహిస్తూ ప్రత్యేక పూజలు గావించి వ్రత మహత్యమును భక్తులకు వివరిస్తూ వారి చేత వ్రతమును చేయించడం ఈ కార్యక్రమం విశేషం. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ వెంకటరమణ, ఉత్సవ కమిటీ ఛైర్మెన్ జీఎల్ నారాయణరెడ్డి, సుబ్బిరెడ్డి, నరసింహారెడ్డి, మధుసూధన్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రతం

దువ్వూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న దేవాలయాలలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం సంధబ్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలను వైభవంగా నిర్వహించారు. దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయం నందు అలాగే గుడిపాడులోని శ్రీ రామాలయం నందు, స్థానిక అమ్మవారి శాలలోనూ వరళక్ష్మి వ్రతంను వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధబ్భంగా ఆ వరలక్ష్మి వ్రతం యొక్క విశిష్ఠతను దాని వల్ల కలుగు ప్రయోజనాలను గురించి వివరించారు. అలాగే ప్రతి ఇంటిలోనూ వరళక్ష్మి వ్రతం వేడుకలను భక్తులు నిర్వహించుకున్నారు. కోదండ రామస్వామి దేవాలయంలో ఆలయ పండితులు సురేంద్ర శర్మ అలాగే భక్తులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా వర్షాలు

### కంభంవారిపల్లె, రైల్వేకోదూరులో 11 సెంటిమీటర్ల వర్షం

రాజంపేట, ఆగస్టు8 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా శుక్రవారం తెల్లవారుజామున వర్షాలు పడ్డాయి. పలు మండలాల్లో కుంభవృష్టి కురిసింది. నాలుగు మండలాల్లో మినహా 26 మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షపాతాలు నమోదయ్యాయి. ప్రధానంగా కంభం వారిపల్లిలో110.2, రైల్వే కోడూరులో 107.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. అలాగే గాలివీడు 34.4, చిన్నమండెం 92 , సంబేపల్లి 36.4, టి .సుండేపల్లి 60.2, రాయచోటి 27.2 , లక్కిరెడ్డిపల్లె 30, రామాపురం 33.4, వీరబల్లి 27.2, నందలూరు 96.4 ,పెనగలూరు 12.8, చిట్వేలు 24.8, రాజంపేట 69.8, పుల్లంపేట 5.4, ఓబులవారిపల్లె 24, ములకలచెరువు 42, తంబళ్లపల్లె 36.4, పెద్దమండెం 57.8, గుర్రంకొండ 6.6, కలకడ 40.2, పీలేరు 34, కలికిరి 72.2 ,వాయల్పాడు 38.4, కురబలకోట 10 ,పెద్ద తిమ్మసముద్రం 37, బి.కొత్తకోట 55 ,మదనపల్లి 16.2 ,నిమ్మనపల్లి 41.4, రామసముద్రం 7.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.



భారీ వర్షంతో జలమయమైన ప్రభుత్వ క్రీడా మైదానం

## మండలంలో గాలి వానభీభత్సం

రామసముద్రం ఆగస్టు 8 ప్రభాతవార్త



మండలంలో శుక్రవారం కురిసిన గాలివానకు విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయి రోడ్లపై , ఇండ్లపై చెట్లు కూలాయి. మండలంలోని పలు పంచాయతీల్లో శుక్రవారం కురిసిన గాలివానకు విద్యుత్ స్తంభాలు చెట్లు నేలకొరిగాయి శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఈదురు గాలితో కూడిన వర్షం రావడంతో టమాట పంటలు పూలు తోటల పంటలు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది టమాట పంటలకు పూల తోటలకు ధరలు లేకపోవడంతో రైతన్నలు అప్పుల బాధలో కోరుకుపోయారు. గత రెండు వారాల నుండి టమాట, పూల ధరలు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం కురిసిన గాలివానకు టమాట పూలు తోటలు పూర్తిగా కొట్టుకుపోయాయి. మినికి పంచాయతీ గుంతవారిపల్లె లో పలు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి, అలాగే త్రాగునీటి బోరు ట్రాన్స్ఫరమ్ స్తంభం వి రిగి ఊరు మీద విద్యుత్ లైన్ పడడంతో గ్రామస్తులు భయంతో పరుగులు తీశారు.విధ్యత్ స్తంభాలు రెండు నివాస గృహాలు మీద పడ్డాయి. అలాగే ద్వారకనాథరెడ్డి బులోరో మీద చెట్టు విరిగి పడి వాహణం పూర్తిగా దెబ్బతింది. సంభందించిన అధికారులు చొరవ చూపి తొందరగా గ్రామానికి విద్యుత్ సరఫరా అందించాలని, నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించాలని రైతులు కోరారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం



పెండ్లిమర్రి, ఆగస్టు 8, ప్రభాతవార్త:

శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతల క్షేత్రం నందు శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతం దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వ్రతంలో సతీసమేతంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణానాయక్, టీడీపీ నాయకులు శిరిగిరెడ్డి రాజారెడ్డి, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం తరుపున ఉచిత తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

## అనారోగ్యంతో వీఆర్వో మృతి

పెండ్లిమర్రి, ఆగస్టు 8, ప్రభాతవార్త:

మండలంలోని తిప్పిరెడ్డిపల్లె వీఆర్వోగా చంద్రమౌళిరెడ్డి పని చేస్తున్నారు. ఈయన గత కొంత కాలంగా అనారోగ్యం ఉండడంతో శుక్రవారం కడప రిమ్స్‌లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది వెళ్లి ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. స్వగ్రామం అయిన ఉప్పరపల్లిలో అంత్యక్రియలు జరుగుతాయని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.